


# అంతేమరి!

భాగవతుల సుబ్రహ్మణ్యం

ఓనాటి తెల్లవారుఝామున విశ్వనాథశాస్త్రి తొందరగా సంధ్యావందనం ముగించుకుందామని నూతిలో చేదవేసి కొయ్యబారిపోయేడు. చేతిలో చాద జారిపోయింది. అతడిని ఆ విధంగా చేసిన సంఘటన ఏమిటీ అంటే నూతిలో చచ్చిపోయి, బాగా ఉబ్బిపోయిన పిల్లి దర్శనం ఇవ్వడం. విశ్వనాథశాస్త్రి అసలే చాదస్తం మనిషి. శకునాలంటే పిచ్చినమ్మకం. ప్రొద్దున్నే పిల్లి ముఖం-అందులోనూ చచ్చినపిల్లిని చూడవలసి వచ్చినందుకు ఏసుక్కున్నాడు. ఎన్ని రకాలుగా తిట్టాలో అన్నిరకాలుగానూ ఆ పిల్లిని శాపనార్థాలు పెట్టి, దాన్ని బయట కీడ్పించే ఏర్పాట్లు చెయ్యడానికి, ఇంట్లోకి విసవిసా నడుచుకుంటూ వచ్చి పెరటి గుమ్మం దగ్గర కాలు బెణికి పడిపోయాడు.

“హమ్మ మాయదారి ముండ పిల్లి! శకునానికి అప్పుడే ఫలితం కనిపిస్తోంది. దీం దుంపతెగ!” అనుకొని కాలు రాసుకుంటూ అక్కడే కూలబడ్డాడు.

ఇంతలో పెద్దవాడు శంకర్రావు పెరట్లోకి వస్తూ “అదేమిటి నాన్నా! అక్కడ కూర్చున్నారేం?” అంటూ అడిగే సరికి, అసలే కోపమ్మీద ఉండడంచేత “వెధవా! ఆ నూతిలో పిల్లి చచ్చి మూడు రోజులైనా చెప్పవేం?” అని వాడిమీద విరుచుకుపడ్డాడు విశ్వనాథశాస్త్రి.

“ఇది బాగుంది నాన్నా! మీరు చెప్పే దాకా నూతిలో పిల్లి చచ్చినట్టు నాకు తెలియదే! బయటకు తేలేదాకా ఎవరికి మాత్రం ఎలా తెలుస్తుంది?” అని నూతి దగ్గరకు వెళ్ళాడు శంకర్రావు.

ఇంట్లోంచి క్రిక్కిరుగా నూతి చుట్టూ చేరారు.

“అన్నయ్యా! పురుగులు కూడా పట్టి వెస్తుంది. ఏన్నాళ్ళై చచ్చిందో ఏమిటో? ఆ నీళు అలాగే తాగేస్తున్నాం! ఏం రోగాలొస్తాయో ఏం ఖర్మో!” వసంత అంది.

“నువ్వు నోరు మూస్తావా లేదా! వెధవ్వాగుడు వాగక!” విశ్వనాథశాస్త్రి పంచె సవరించుకొని కాలు కుంటు కుంటూ మళ్ళీ నూతి దగ్గరకొచ్చి నిలబడ్డాడు.

“దానికేం కష్టమొచ్చిందో! ఆత్మహత్య చేసుకుంది. అలా నేనూ చస్తే నాకూ ఈపీడ విరగడైపోను.” లోపల్నుంచి అనసూయమ్మ ఎవర్ని తిడుతోందో అర్థం కావడంలేదు.


విశ్వనాథశాస్త్రికేమి పాలుపోవడంలేదు. త్వరగా సంధ్యావందనం పూర్తి చేసుకొని ఊళ్ళో పౌరోహిత్యానికి వెళ్ళాలి. శెట్టిగారింట్లో ఇవాళ ఆబ్దికం కూడాను. వేగం వెళ్ళకపోతే విసుక్కుంటాడు అతడు.

“ఒరేయ్! పిల్లిని తీయడానికి ఎవర్నయినా పిలువ్!” పెద్దకొడుక్కి ఆర్డర్ వేశాడు శాస్త్రి.

“నాన్నాలూ! పిల్లిని తీత్తే మాత్తలం ఆ నీళ్ళు మీ మడికి పనికొత్తాయేంటి?” నాలుగేళ్ళ చిన్నవాడు అమాయకంగా అడిగాడు.


చర్మవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!
హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి
డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి : 26, నక్ బాగ్ రోడ్, మద్రాసు-17

దేవి పిల్స్ REGD
వాడండి ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, రేక, ఆగిపోయినబహిష్టుకు
స్త్రీల ఆరోగ్యమునకు ఎట్టి హాని కలిగించదు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS. SEENU & CO., MADRAS-21

చర్మాన్ని తెల్లబరిచే ప్రత్యేకమైనది
చర్మవైద్యులు మరియు సౌందర్యసలహాదారులచే ఆమోదించబడింది
అందంగా, తెల్లగా, కోమలంగా ఉండాలని మీరు కలలుకనే ముఖ వర్చస్సు పొందండి. ఫ్లోరోజోన్ లోని తెల్లపరిచే నిగూఢ రహస్యం పైపై మెరుపు కలిగిస్తాయి శుభ్రపరుస్తుంది. చర్మపోషకం మరియు టానిక్, ఫ్లోరోజోన్ మొటిమలు, ముడుతలు, మచ్చలను సాఫీచేసి జారిపోయిన చర్మాన్ని కొత్తరూపం కలిపిస్తుంది.

ఫ్లోరోజోన్
కాన్సంట్రేటెడ్ క్రీమ్ & లోషన్
పసిఫిక్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్
పోస్టు బాక్సు 1192, బొంబాయి 400 001
ప్రముఖ కెమిస్టుల & దుకాణాలలో లభిస్తుంది
National 259-Tel

# అంతేమరి!

"ఈ వెధవ నా నూతి దగ్గరకు రానిచ్చిందెవ్వరా! ఒసేవ్ వసంతా! పిల్లి వాళ్ళమ్మ దగ్గరకు తీసుకుపో!" చిరాగ్గా అన్నాడు శాస్త్రి.

మధ్యవాడు మాధవ్ ఈ వార్త వీధిలో వాళ్ళందరికీ అప్పుడే అంటించేసి నట్టున్నాడు— ఒక్కొక్కళ్ళే రాసాగారు.

ఊరు మరీ బొత్తిగా పల్లెటూరు కావడాన, అది అసలే బ్రాహ్మణాగ్రహారం కావడాన గావంచాలు మీదకెగ గట్టుకొని ఉన్న బ్రాహ్మలంతా సంధ్యలు చెప్పుకుంటూ "ఏమిటండీ శాస్త్రిగారూ! మీ నూతిలో పిల్లి పడిందట!" అంటూ పరామర్శకు వచ్చారు.

చాదస్తానికి తోడు అనుమానం మనిషి కూడా అయిన విశ్వనాథశాస్త్రి "పడడం కాదండీ! ఇదెవరో కోరి చేసిన పనిలా కన్పిస్తోంది. బహుశా ఆ వెధవ పోతయ్యగాడే చేసి ఉంటాడీ పని. వాడి పెళ్ళాం మా యింట అంట్లు తోముతూండేది. నాల్రోజుల క్రిందట చిన్న పేచీవచ్చి పని మాన్పించేశాను. ఈపని వాళ్ళదే అయి ఉంటుంది!" అని తన అనుమానం వ్యక్తం చేశాడు.

"ఆ జామిచెట్టు పెద్ద కొమ్మలు ఇటు నూతిమీదకు వాలి ఉన్నాయి కదండీ! బహుశా చెట్టు ఎక్కబోయి పిల్లి జారి పడిందేమో!" రెండిళ్ళవతల ఉన్న సూర్యం పంతులు గారపళ్ళికిలించుకుంటూ తను కనిపెట్టిన విషయం వివరించాడు.

"ఇన్నాళ్ళూ లేనిది ఈరోజేనా వచ్చింది? ఎప్పట్నించో ఉన్నాయండీ ఆ కొమ్మలు. అదేం కాదు!" అయిదో ఇంటి అవధాన్లు సూర్యం పంతులు మాట కొట్టేశాడు. అసలు విషయ మేమిటంటే వాళ్ళిద్దరికీ బద్ధ వైరం.

నలుగురూ నాలుగు రకాలుగా ఓ వంక చర్చలు సాగించడం మొదలెట్టారు. బాగా తెల్లవారిపోయింది. సూర్యోదయం కూడా అయ్యింది.

"ఈ వెధవ ఎక్కడ తగలడ్డాడో! మనిషి నెవరినైనా తీసుకురా అంటే వెళ్ళిన వాడు గంటైనా తిరిగి రాలేదు. ఏమిటో!" శాస్త్రి అసహనంగా విసుక్కున్నాడు.

మరో గంట గడిచిన తర్వాత "నాన్నా!



ప్రముఖ రాజకీయ వేత్త, కేంద్ర మాజీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య (67) జూన్ 5 న న్యూఢిల్లీలో గుండె పోటు తిరగబెట్టి అకస్మికంగా మరణించారు. వారు 1912 ఆగస్టు ఆరవతేదీన తెనాలి తాలూకాలోని సంగం జాగర్లమూడిలో జన్మించారు. 1952నుంచి పార్లమెంటుకు ఎన్నిక అవుతూనే వున్నారు.

అయిదు రూపాయలిస్తేనే కాని, పిల్లిని తియ్యడానికి ఎవరూ రారట!" అంటూ శంకర్రావు వచ్చాడు.

"ఇదేం ఖర్మరా నాయనా! వెధవ పిల్లిని తియ్యడానికి అయిదు రూపాయలు కావాలా?" అని పిల్లిని వదిలిపెట్టి వాణ్ణి తిట్టడానికి మొదలెట్టాడు శాస్త్రి.

"పోనీ! నేను నిచ్చెన వేసుకొని దిగి తీసెయ్యనా?" శంకర్రావు మాట ఇంకా నోట్లో ఉండగానే "వెధవన్నర వెధవా! కులంలో తప్పబుట్టావురా! మన వంశ మేమిటి? మన మర్యాద ఏమిటి? అలగా జనాల్లాగ కుక్కని, పిల్లిని ఈడుస్తా నంటావా? నీకేం పొయ్యే కాలం! వెధవ బుద్ధులు నీకెలా వచ్చాయ్?" శంకర్రావు మీద మండి పడ్డాడు శాస్త్రి.

పౌరోహిత్యం తప్ప మరే ఆధారమూ లేని శాస్త్రి తాత ముత్తాతలు ఒకప్పుడు బాగా బ్రతికిన వాళ్ళు. అప్పట్లో బ్రాహ్మణాదరణ విశేషంగా ఉండేది. పలుకుబడీ, రాబడీ ఉండేవి. ఆ వంశంలో పుట్టిన శాస్త్రికీ అదే వంటబట్టి చాదస్తంనుంచి తప్పుకోలేక, మారుతున్న దేశ కాల మాన పరిస్థితులతో రాజీ పడలేక, తిన్నా తినకపోయినా గుట్టుగా సంసారం లాక్కొస్తున్నాడు. మరి అటు

కంటి వాడికి ఐదు రూపాయలిచ్చి పిల్లిని తీయించడం అంటే బాధగనే ఉంటుంది. ఆ ఐదు రూపాయలూ మరో ఖర్చుకు వెచ్చించవచ్చుననే ఆలోచనే వస్తుంది తప్ప, ఇప్పుడీ గండం గడిచి గట్టెక్కడం ఎలాగా? అని ఆలోచించలేక పోతున్నాడు. అప్పటికి శంకర్రావు ముందుకొచ్చి పిల్లిని తీస్తానంటే వంశ మర్యాద అడ్డొచ్చిపడింది. మరి ఈ సమస్య ఎలా విడుతుంది?

ఫలితంగా మరో నాల్రోజులుపాటు పిల్లి నూతిలోనే ఉండిపోయింది. ఆ నాల్రోజులూ ప్రక్కనే ఉన్న శంభుదాసుగారింట్లో నీళ్లు తెచ్చుకున్నారు.

విశ్వనాథ శాస్త్రికి రాత్రీ పగలూ ఇదే ఆలోచన. "పిల్లి నూతిలోంచి ఎలా బయటపడుతుంది? పడినా ఆనీళ్లు పనికొస్తాయా?

# అంతే మరి!

పిల్లిని తియ్యటానికే అయిదు రూపాయలు అడుగుతున్న వాళ్లు మొత్తం నీళ్ళన్నీ తోడి పారెయ్యటానికి ఇంకెంత అడుగుతారో! పైగా ఈ మధ్య నిలువు లోతున్నాయె!" ఇలా నిద్రపట్టక తిండి సహించక శాస్త్రి ఇబ్బందిపడి పోతున్నాడు.

ఏమయితే అదయిందని తండ్రి ఇంట్లో లేని సమయం చూసి, శంకర్రావు ధైర్యం చేసి, నాలుగు బిచ్చెమ్మ కలిపి కట్టి నూతిలో దిగాడు. కుళ్లిపోయిన పిల్లి భరించరానంత కంపు కొడుతోంది. పురుగులు లుకలుక లాడుతున్నాయి. దిగాడే కాని దాన్ని బయట పడెయ్యడ మెలాగో తోచలేదు. ఇదంతా తండ్రి మూలాన్నే వచ్చింది. ఇంతవరకూ రాకముందే తీసేసి ఉంటే బాగుండేది. ఇప్పుడేం చెయ్యడం? ఊపిరి సలపనంత వాసనకు ముక్కు మూసుకున్నాడు— తండ్రి ఎక్కడ వచ్చేస్తాడో అనే భయంతో త్వరగా వెంట తెచ్చుకున్న గోతాము పిల్లి కాళ్లకు ముడివేసి గబగబా నిచ్చెన ఎక్కసాగాడు.

ఇంతలో విశ్వనాథ శాస్త్రి వీధిలోంచి ఊడిపడ్డాడు. తండ్రి చేత తిట్లు తప్పవని శంకర్రావు భయపడసాగాడు. మాట మాత్రంగా అంటేనే విరుచుకుపడిన తండ్రి తప్పిస్థితిలో చూస్తే తిట్టడమే కాదు — క్రరచ్చుగా కొడతాడన్నా ఆశ్చర్యం లేదు. ఇప్పుడేం చెయ్యాలి? మళ్ళీ తండ్రి వీధిలో కెళ్లేవరకూ నూతిలోనే ఉండిపోతే!...

వెధవ వాసన! చంపేస్తోంది. ఇదేదో నా సహనానికి పరీక్షలా ఉంది—అనుకుంటూ బయటకు రావడానికి అవకాశం కోసం ఎదురు చూస్తూ అలా నిచ్చెన మీద సాయంత్రం వరకూ నిలబడి ఉన్నాడు.

ఆరోజు విశ్వనాథ శాస్త్రి ఎంతకూ ఇంట్లోంచి కదలేదు. వేదం పారాయణ చేస్తూ వడి వాకిట్లో కూర్చున్నాడు.

క్రమంగా చీకటి పడింది. దీపాలు పెట్టే వేళవుతుండగా శంకర్రావు మెల్లగా నిచ్చెన ఎక్కి, చచ్చినపిల్లి గోనెతో బయటపడ్డాడు. అప్పుడే సరిగ్గా విశ్వనాథ శాస్త్రి కూడా పారాయణ ఆపి పెరట్లోకి వచ్చాడు. చేతిలో పిల్లితో ఎదురుగా శంకర్రావు...

శంకర్రావు వణికిపోసాగాడు. ఎదురుగా తండ్రి యమునిలా కన్పిస్తున్నాడు. నిల్చోలేకుండానున్నా ధైర్యం పారిపోతోంది. అజానుబాహువు, గంభీర విగ్రహం అయిన తండ్రి మాటంటేనే భయపడే శంకర్రావుకు ముచ్చెమటలూ పోసేస్తున్నాయ్.

"ఎలాగైతేనేం తీసేసి రక్షించావ్! ఎవరికీ చెప్పకుండా, రెండో కంటివాడికి తెలీకుండా దాన్ని పెరట్లోంచి తీసుకువెళ్లి ఊరవతల చెరువు గట్టుమీద పారేసి సోమయాజులు గారింటికెళ్లి స్నానం చేసేయ్! గేపెప్పుడో వెళ్లి హాల్ఫేసుకో ఏ బ్లీచింగ్ పౌడరో తెచ్చి నూతిలో కలిపేసెయ్. కొన్నాళ్ళకు అదే సర్దుకుంటుంది. తర్వాత ఆలోచిద్దాం!" అనేసి వెళ్లిపోయిన తండ్రి వంక స్టన్ అయిపోయి చూడసాగాడు శంకర్రావు.. అంతే మరి!

వేలాది పాఠకుల మనోభావాలు పొందిన
అత్యుత్తమ సాహిత్య విజ్ఞానాన్ని అందిస్తున్న
శ్రీ శారదా సాహిత్య సదావళి-2
నరసరావుపేట 522601
ప్రత్యేక బహుమతులతో క్రొత్త సభ్యుల్ని [illegible]
త్వరపడండి 28-6-79 [illegible]
30పై. [illegible]
మేనేజర్.

ఉచితం! ఉచితం!!
కలం - స్నేహం
వివిధ ప్రాంతాల నుండి మిత్రుల (స్త్రీ-పురుషుల)ను పొంది స్నేహానుబంధాలు ఆనందముగా పొందవచ్చును. సభ్యత్వంతో వివరాలు ఉచితముగా ఇవ్వబడును.
వివరములకు 80 పై. స్టాంపు పంపండి.
దేశసేవక కలం-స్నేహితుల సంఘం,
ముగటపల్లి-533248. తూ॥గో॥ జిల్లా.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడున స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు, ____
విలాసము: ____
____ PIN ____


కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14.
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్—